జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
బుధవారం 19,ఫిబ్రవరి, 2025 www.prajajyothinews.com పేజీలు : 4

# జనావాసంలోకి దుప్పి

## - డీర్ పార్క్‌కు తరలించిన అటవీ శాఖ అధికారులు



**కొడిమ్యాల,ఫిబ్రవరి 18,(ప్రజాజ్యోతి):**

మండలం పూడూరు గ్రామంలోకి మంగళవారం ఉదయం అటవీ ప్రాంతంలో నుండి దారి తప్పి చుక్కల దుప్పి గ్రామంలోకి వచ్చింది.దారి తెలియక అటు ఇటు పరిగెత్తుతూ గాయపడటంతో స్థానికులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు.వారు దుప్పిని పట్టుకొని మొదట స్థానిక వెటర్నరీ ఆసుపత్రిలో చికిత్స చేయించి అనంతరం కరీంనగర్ లోని జింకల పార్కుకు తరలించినట్లు అటవీ శాఖ అధికారి మొయినుద్దీన్ తెలిపారు.

# పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి

## - విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి) :**

రానున్న పదవ తరగతి పరీక్షల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.పదవ తరగతి పరీక్షలకు సన్నద్ధతపై మంగళవారం మండల విద్యాధికారులతో కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం పదవ తరగతి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. వారికి అవసరమైన స్టడీ మెటీరియల్ అందించాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేకంగా మాట్లాడి పరీక్షలు పూర్తయ్యే వరకు క్రమం తప్పకుండా పాఠశాలకు పంపవలసిందిగా కోరాలని అన్నారు. నాలుగు మోడల్ ప్రశ్నపత్రాలను ప్రత్యేకంగా తయారుచేసి విద్యార్థులతో ప్రాక్టీస్ చేయించాలని ఎంఈఓ లకు సూచించారు.పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులుద.. వివరాలు 2లో..

# సీఎం రేవంత్ రెడ్డి భజన చేయక పోతే బండికి పూట గడవదు

- వెన్నుపోటు, కుట్రలు, కుతంత్రాలకు కేరాఫ్ బిజెపి
- అబద్దాలతో రాష్ట్ర ప్రభుత్వంపై విష ప్రచారానికి దిగడమే బండి సంజయ్ పని
- దేశంలో అసమర్థ ఎంపిల లిస్టులో బండి సంజయ్ ది అగ్రస్థానం
- నైతికత లేని బండి సంజయ్, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేల పనితీరుపై మాట్లాడటం హాస్యాస్పదం
- ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో డబ్బు దండుకోవడం వల్లే రాష్ట్ర అధ్యక్ష పదవి ఊడింది
- 8మంది బిజెపి ఎంపిల్లో.. 8మంది బిజెపి ఎమ్మెల్యేలలో కనీసం ఏఇద్దరికైనా సఖ్యత ఉందా
- ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు అడిగే నైతిక హక్కు బిజేపీ కి లేదు.
- ఏదో విధంగా ముఖ్యమంత్రి ని విమర్శించి వార్తలలో ఉండాలనేది ఆయన తపన.
- మైనారిటీల మీద విద్వేషం వెళ్లగక్కి బండి రాజకీయ పబ్బం గడుపుకోవడం సిగ్గుచేటు
- కేంద్ర మంత్రి బండి సంజయ్ పై సంచలన వ్యాఖ్యలు చేసిన సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి



వివరాలు 4లో..

# దేశాభివృద్ధిలో మైనింగ్ రంగమే అత్యంత కీలకమం

## - సింగరేణి సీఅండ్ఎండీ బలరామ్

2 లో




**గోదావరిఖని , ఫిబ్రవరి 18 (ప్రజాజ్యోతి) :**

దేశ అభివృద్ధిలో మైనింగ్ రంగమే అత్యంత కీలకమని సింగరేణి సీ అండ్ ఎండి అండ్ బలరాం అన్నారు.హైదరాబాద్ లో మైనింగ్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ ఛాప్టర్ ఆధ్వర్యంలో ఖనిజ అన్వేషణ ఆత్మనిర్భర్ వికసిత భారత్-2047 వైపు ముందడుగు అనే అంశంపై రెండు రోజుల పాటు జాతీయ స్థాయి సదస్సు నిర్వహించారు.మంగళవారం జరిగిన ముగింపు సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు.వికసిత భారత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగానికి కీలక పాత్ర పోషిస్తుందన్నారు.2047 నాటికి దేశాన్ని అగ్రదేశంగా తీర్చిదిద్దేందుకు రూపొందించుకున్న వికసిత్ లక్ష్యాలను చేరుకోవడంలో మైనింగ్ రంగం పాత్ర అత్యంత కీలకమని, క్రిటికల్ మినరల్స్ రంగంలో గణనీయమైన పురోగతి సాధించాల్సిన ఎంతైనా అవసరం ఉందన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి ప్రోత్సాహంతో క్రిటికల్ మినరల్స్ అన్వేషణలో ఉన్న అవకాశాలపై అధ్యయనానికి సింగరేణి తరపున చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం కూడా మైనింగ్ రంగంలో సంస్కరణలు తీసుకురావడం,బడ్జెట్లో ప్రత్యేక నిధులను కేటాయించడం ద్వారా ఈ రంగంపై దృష్టిసారిస్తోందన్నారు.ఇప్పటి వరకు ప్రభుత్వ రంగ సంస్థల ఆధ్వర్యంలో బొగ్గు,ఇనుము తదితర ఖనిజాన్వేషణ పెద్ద ఎత్తున సాగుతోందని,రానున్న రోజుల్లో క్రిటికల్ మినరల్స్ కు ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు.లిథియం,కోబాల్ట్,నికెల్ తదితర అరుదైన ఖనిజాల అన్వేషణ చేపట్టడం ద్వారా భవిష్యత్ టెక్నాలజీ అభివృద్ధికి దోహదపడిన వాళ్లం అవుతామన్నారు.దేశాన్ని 2070 నాటికి నెట్ జీరో గా మార్చాలన్న లక్ష్యాన్ని చేరుకోవడానికి ఈ అరుదైన ఖనిజాల అన్వేషణ ప్రస్తుతం అత్యవసరమన్నారు.వీటి కోసం పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తూ అనుమతుల జారీని వేగవంతం చేయడం ద్వారా ముందడుగు

# పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణతకు కృషి చేయాలి



నిర్వహించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఇందుకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని ఎంఈఓలను ఆదేశించారు. ఫ్యాన్లు, లైట్లు, తాగునీరు వంటి వసతులు ఏర్పాటు చేయాలన్నారు. సాయంత్రం విద్యార్థులు అలసిపోకుండా స్నాక్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మండల విద్యాధికారులు ప్రభుత్వ హాస్టళ్ళను సందర్శించి విద్యార్థుల చదువును పర్యవేక్షించాలని అన్నారు. హాస్టల్ లోని విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించాలని తెలిపారు. కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారో లేదో తనిఖీ చేయాలని ఆదేశించారు. పాఠశాలలు, హాస్టళ్ళను శుభ్రంగా ఉంచాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయి, జిల్లా విద్యాధికారి జనార్ధన్ రావు, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో మైనింగ్ రంగమే అత్యంత కీలకమం

వేయొచ్చన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఆటోమేషన్ వంటి అత్యాధునిక సాంకేతికతలను మైనింగ్ లో విస్తృతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. అక్రమ మైనింగ్ ను నిరోధించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతానికి దోహదపడవచ్చన్నారు. ఈ సదస్సులో ఎన్ ఎం డీ సీ డైరెక్టర్(కమర్షియల్) వి.సురేశ్, డైరెక్టర్ (టెక్నికల్), ఎంఈఏఐ హైదరాబాద్ ఛాప్టర్ ఛైర్మన్ వినయ్ కుమార్, చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ బి.విశ్వనాథ్, సలహాదారు ఎ.కె.శుక్లా, విశ్రాంత డైరెక్టర్ సత్పతి, ఎన్ ఎల్ సీ రిటైర్డ్ సీఎండీ సురేంద్ర మోహన్, సింగరేణి జీఎం(కో ఆర్డినేషన్) శ్రీ ఎస్డి.ఎం.సుభానీ, ఎంఈఏఐ సభ్యులు, మైనింగ్ రంగ నిపుణులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగరాలి...

## - ఎమ్మెల్యే విజయ రమణారావు




**సుల్తానాబాద్ ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి) :** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరాలని ముఖ్య కార్యకర్తలకు దిశ నిర్దేశించిన ఎమ్మెల్యే విజయ రమణారావు సుల్తానాబాద్ పట్టణ కేంద్రంలో మంగళవారం యశోద నరహరి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ఉమ్మడి మెదక్ జామాబాద్,ఆదిలాబాద్,- కరీంనగర్ పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి "అల్ఫోర్స్" డా. వూట్కూరి నరేందర్ రెడ్డి గెలుపు కోసం సుల్తానాబాద్ పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పట్టభద్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ప్రతి ఒక్క పట్టభద్రునికి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఓటు వేసే విధంగా ఇంటి ఇంటికి తిరిగి ప్రచారం నిర్వహించాలని సూచించారు. సంవత్సరం కాలంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యువతకు అందించిన ఉద్యోగాలు రానున్న రోజుల్లో చేపట్టబోయే కార్యక్రమాలను క్లుప్తంగా వివరించి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మార్కెట్ చైర్మన్ మినుపల ప్రకాష్ రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దానాయక్ దామోదర్ రావు, పట్టణ అధ్యక్షులు అబ్బాయి గౌడ్, మండల అధ్యక్షులు చిలుక సతీష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు నెరవేర్చాలి...

## - రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

**- విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా కొనసాగించాలి**
**- రైతు భరోసా పై గ్రీవెన్స్ సెల్ ను జిల్లాలలో ఏర్పాటు చేయాలి**
**- 5 రోజులలో అదనపు భూ వివరాల నమోదు పోర్టల్ లో పూర్తి చేయాలి**
**- ప్రతి నీటి చుక్కను వినియోగించుకొని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి**
**- వేసవిలో త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు**
**- ఎన్నికల కోడ్ తర్వాత రేషన్ కార్డుల పంపిణీ కు సన్నద్ధం కావాలి**
**- ప్రజలు పదే పదే రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు**
**- ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్**




**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి)** ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు నెరవేర్చాలని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు , డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలు పై ముఖ్య కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15 వేల 623 మెగా వాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు. సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సి.ఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు. రైతు భరోసా పై లిసీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడే సహాయం అందిందని, 63% పట్టాదారులు సహాయం పోందారని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయెతర భూమి గా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్ లో అందించామని అన్నారు.

రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పి.ఎ.సి.ఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు. యాసంగి సాగు నీటి సరఫరా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై సిఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకొవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ , మహబూబ్ నగర్ జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్ర్కూట్ ని ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ నుండి ఈ వీడియో కాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, వ్యవసాయ, విద్యుత్, మున్సిపల్, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు.

**అధికారులతో కలెక్టర్ సమీక్ష**

వీడియో కాన్ఫరెన్స్ ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి విద్యుత్, మున్సిపల్, వ్యవసాయ, ఇరిగేషన్ అధికారులతో సమావేశం నిర్వహించారు. యాసంగి పంటకు నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలని అన్నారు. వేసవిలో నగరం తో పాటు గ్రామాల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా మరమ్మతులు ఉంటే పూర్తి చేయాలని సూచించారు. సబ్ స్టేషన్ వారీగా ప్రతిరోజు విద్యుత్ వినియోగానికి సంబంధించిన నివేదికను సమర్పించాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు.

## శ్రీ సంతు సేవాలాల్ మహారాజ్ 286 జయంతి ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్





**జగిత్యాల టౌన్,ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి) :** జగిత్యాల జిల్లా కేంద్రంలో బంజారా భవన్ వద్ద శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ 286 జయంతి (భోగ్ భండార్) ఉత్సవాల్లో పాల్గొన్న జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ లైబ్రరీ డైరెక్టర్ చేట్పల్లి సుధాకర్, దశరత్ నాయక్, భూక్యా నరేందర్,అజ్మీరా సంతోష్ నాయక్ ,అరుణ్,ప్రభాకర్,నందు నాయక్, ధర్మాజీపేట్ చిరంజీవి,రాజు నాయక్,బంజారా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా విక్రయించిన వ్యక్తిపై 50 వేల జరిమానా




**కొడిమ్యాల,ఫిబ్రవరి 18,(ప్రజాజ్యోతి):** మండలం గంగారాంతండా గ్రామంలో నాటుసారా అమ్ముతూ పట్టుబడిన భూక్యా రామేశం అను వ్యక్తిపై ఇది వరకు కేసు నమోదు చేసి కొడిమ్యాల తహసీల్దార్ ముందు బైండోవర్ చేయగా,మళ్ళీ అతను బైండోవర్ని అతిక్రమిస్తూ మరల గుడుంబా అమ్మడంతో అతడిని కొడిమ్యాల తహసీల్దార్ ముందు హాజరు పరచడంతో అతనికి రూ. 50000 జరిమానా విధించగా నిందితుడు మంగళవారం జరిమానా చెల్లించి జరిమానా కట్టిన రశీదును జగిత్యాల ఎక్సైజ్ సిఐ కు అందించడం జరిగింది. జగిత్యాల స్టేషన్ పరిధిలో ఎవరైనా నాటుసారా తయారు చెయ్యడం,కలిగి ఉండటం,అమ్మడం,రవాణా చెయ్యడం మరియు నాటుసారా తయారీకి ఉపయోగించే ముడిసరుకును కలిగి ఉన్నట్లైతే కఠిన చర్యలు తీసుకుంటామని జగిత్యాల అబ్కారీ సీఐ సర్వేశ్వర్ హెచ్చరించారు.

## మార్కెట్ యార్డులో కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చొప్పదండి, ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** ప్రాథమిక వ్యవసాయ సహకారసంఘం ఆధ్వర్యంలో తెలంగాణ మార్క్ ఫెడ్ సౌజన్యంతో చొప్పదండి వ్యవసాయ మార్కెట్ లో మంగళవారం కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా మార్కెట్ కార్యదర్శి రాజేశ్వరి మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా కందులను శుభ్రం చేసి మార్కెట్ యార్డుకు తీసుకురావాలని అన్నారు. తద్వారా ప్రభుత్వం కల్పించే మద్దతు ధర 7550 రూపాయలు పొందవచ్చని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రవణ్ కుమార్, మార్క్ఫెడ్ సిబ్బంది సాయిరాం, మార్కెట్ సిబ్బంది తిరుపతి, గంగబాబు, రంగస్వామి, సొసైటీ సిబ్బంది శంబయ్య ,రమణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

# గౌతమ హై స్కూల్ విద్యార్థులచే వార్షిక స్పోర్ట్ మీట్

### - ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి

**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి18, ప్రజాజ్యోతి:** జగిత్యాల పట్టణంలో గౌతమ హై స్కూల్ వారి ఆధ్వర్యంలో జరిగిన వార్షిక స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి వాసం భీమయ్య పావురాన్ని ఎగురవేసి, స్కూల్ చైర్మన్ కంది కైలాసం స్పోర్ట్స్ జెండా ను ఎగుర వేయగా, రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులచే క్రీడా జ్యోతి నీ వెలిగించి లాంఛనంగా క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ క్రీడల వలన విద్యార్థులు మానసికంగా మరియు శారీరకంగా దృఢంగా ఉంటారని, మెదడు చురుకుగా పని చేసి చదువుల్లో రాణిస్తారని, ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయిలో ప్రతిభ కనబరిచిన స్కూల్ విద్యార్థులను అభినందించారు, కంది కైలాసం మాట్లాడుతూ స్కూల్ లో విద్యార్థులకు ప్రతి ఏడాది ఇలాగే వార్షిక స్పోర్ట్ మీట్ నిర్వహించి విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీస్తూ దీనిద్వారా విద్యార్థులు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచేలా ప్రోత్సహించడం జరుగుతుందనితెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో విద్యార్థులు చేసిన పిరమిడ్స్, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను అలరించాయి., విద్యార్థుల కుటుంబ సభ్యులు కూడా ఈ స్పోర్ట్స్ మీట్ ను చూస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల విద్యాధికారి వాసం భీమయ్య, ఆలయ కమిటీ మెంబర్లు అశోక్ రావు, వెంకట్ రావు, విఠలయ్య, చిరంజీవి, నర్సింగరావు, మురళీ మనోహర్ చారీ బిజెపి పట్టణ అధ్యక్షులు కొక్కు గంగాధర్, తపస్ ఉపాధ్యాయ సంఘ నాయకులు వోడ్నాల రాజశేఖర్, స్కూల్ చైర్మన్ కంది కైలాసం, పాఠశాల కరస్పాండెంట్ కంది అన్నపూర్ణ కైలాసం, స్కూల్ సిబ్బంది ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.






# అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### - బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

**చొప్పదండి ,ఫిబ్రవరి 18 (ప్రజా జ్యోతి):** భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి. అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ పట్టబద్రుల్ని కోరారు. మంగళవారం చొప్పదండి పట్టణంలో అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యంలో పలు వార్డ్ లలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో గెలిచిన బిఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు నిరుద్యోగుల పక్షాన కానీ వారి సమస్యల్ని శాసనమండలిలో ఏనాడు ప్రస్తావించలేదని అన్నారు. తెరాసకు అభ్యర్థులు కరువయ్యారని, అధికార పార్టీకి గ్రాడ్యుయేట్ అభ్యర్థి తప్ప టీచర్స్ఎమ్మెల్సీఅభ్యర్థి లేరని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని చెప్పారు. గ్రూప్1 ఉద్యోగుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర బిజెపి కార్యకర్తలదే అని, 317జీవోను రద్దు చేయాలని ఉపాధ్యాయుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ దన్నారు. నిరుద్యోగుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన బీజేపీని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని కోరారు. కార్యక్రమంలో గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, తాడూరి రామకృష్ణ, అనుమండ్ల కోటేష్, అర్థవెల్లి శ్రీనివాస్, స్వర్గం కళ్యాణ్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, దూస రాజు ఉన్నారు.



# ప్రసన్న హరికృష్ణకు గౌడ సంఘాల మద్దతు

### - గౌడ సంఘాలు కలసికట్టుగా కృషి చేయాలి... - గొప్ప మనసున్న మహానుభావుడు ప్రసన్న హరికృష్ణ...

**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి)** కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల అభ్యర్థి డాక్టర్ పులి ప్రసన్న హరికృష్ణకు గౌడ సంఘాలు మద్దతు ప్రకటించాయి. మంగళవారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో విలేఖర్ల సమావేశంలో గౌడ అఫీషియల్స్,ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ( జీవోపిఏ) కరీంనగర్ జిల్లా అధ్యక్షులు అమరగాని నర్సయ్య గౌడ్, ఉపాధ్యక్షులు కోడూరి మహేందర్ గౌడ్, కోశాధికారి పర్కాల మురళి గౌడ్‌లు మాట్లాడుతూ పట్టభద్రుల ఉన్నతి కోసం, నిరుద్యోగులకు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించడానికి తన 19 సంవత్సరాల ఉద్యోగ జీవితానికి రాజీనామా చేసి ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్న ప్రసన్న హరికృష్ణ గెలుపు కోసం గౌడ సంఘాలు కలసికట్టుగా కృషి చేయాలన్నారు. పేద విద్యార్థుల కోసం ఉచిత కోచింగ్ సెంటర్లు, అవసరమైన వారికి ఉచితంగా స్టడీ మెటిరియల్, పాఠ్యపుస్తకాలు అందిస్తున్న గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి ప్రసన్న హరికృష్ణ అని ఆయనకు పట్టభద్రులు, నిరుద్యోగులు, యువత అండగా నిలువవల్సిన తరణమిదేనన్నారు. కరోనా సమయంలో



చొప్పదండి మండలం కాట్నపల్లి గ్రామంలో తల్లిదండ్రులు చనిపోయి అనాథలైన ఇద్దరు అమ్మాయిల దాదాపు మూడు లక్షలు అందజేసిన గొప్ప మనసున్న మహానుభావుడు ప్రసన్న హరికృష్ణ అని పట్టభద్రుల సమస్యల పట్ల పూర్తి అవగాహన ఉన్న ఆయన ఆ సమస్యల పరిష్కరానికి కృషి చేస్తారనే నమ్మకం ఉండడం వలన గౌడ సంఘాల ద్వారా ఆయనకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు వారు వెల్లడించారు. పట్టభద్రులు,నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగులు, యువత పక్షాన తన గొంతు వినిపించడానికి ఈ ఎన్నికల బరిలో నిలిచిన అయనను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో గౌడ సంఘాల నాయకులు పార్వతి నర్సయ్య గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, బుర్ర ముత్తయ్య గౌడ్, వంగ వెంకటయ్య గౌడ్, పంజాల లచ్చయ్య గౌడ్, కోడూరి మహేందర్ గౌడ్, మంద పరశురాం గౌడ్, బుర్ర జగదీశ్వర్ గౌడ్, నేరెల్ల నాగన్న గౌడ్, గడ్డమీది రాజేషం గౌడ్, పంజాల మల్లేశం గౌడ్ తదితరులు పాల్గోన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి భజన చేయక పోతే బండికి పూట గడవదు

**కరీంనగర్ బ్యూరో,ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి) :** కూట్లో రాయి తీయనోడు ఏట్లో రాయితీసినట్టుగా కేంద్రమంత్రి బండి సంజయ్ తీరు ఉందని, ఓటేసిన కరీంనగర్ ప్రజలకు ఏమి చేయని బండి సంజయ్ కాంగ్రెస్ పార్టీని ఏమొహం పెట్టుకొని విమర్శిస్తాడని, నిత్యం వార్తల్లో నిలవడం కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్, ప్రతిరోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని తిట్టడం, సీఎం రేవంత్ రెడ్డిని విమర్శించడం, మంత్రులపై ఆరోపణలు చేయడం, ఎమ్మెల్యేలను టార్గెట్ చేయకుంటే రోజు పూట గడవని పరిస్థితిగా మారిపోయిందని కూడా చైర్మన్ నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి విమర్శించారు. నగరంలోని సిటీ కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నరేందర్ రెడ్డి కేంద్ర మంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజా సంగ్రామ యాత్ర పేరుతో బండి సంజయ్ వందలాది మందిని బ్లాక్మెయిల్ చేసి ఎమ్మెల్యే టికెట్లు ఇప్పిస్తానని జబర్దస్తీ గా కొందరిని టార్గెట్ చేసి డబ్బులు దండుకోవడం వల్లనే బిజెపి రాష్ట్ర అధ్యక్ష పదవి ఊడిపోయిందని బిజెపి పార్టీలో జరిగిన ప్రచారం వాస్తవం కాదా అని ప్రశ్నించారు. వెన్నుపోటు కుట్రలకు కుతంత్రాలకు కేరాఫ్ అడ్రస్ బిజెపి పార్టీ అని నాడు బ్రిటిష్ వారి అడుగులకు మడుగుల అదే పాలసీని అనుసరిస్తూ దేశంలో కులాల పేరుతో మతాల పేరుతో ప్రజల మధ్య వైశామ్యాలను రగిలించి విభజన రాజకీయాలకు పాల్పడుతున్న బిజెపిని రాష్ట్ర ప్రజలు బహిష్కరించాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 8 మంది బీజేపీ ఎంపీలు 8 మంది బిజెపి ఎమ్మెల్యేలు ఉండగా వారిలో ఏ ఒక్కరికి ఒకరిపై ఒకరికి భరోసా లేదని వారి మధ్య సఖ్యత కోల్పోయినట్టు కనిపిస్తుందని ఎద్దేవా చేశారు. కేవలం ఉనికి కోసమే బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వంపై గోబెల్స్ విషయ ప్రచారానికి తెగబడుతున్నాడని దుయ్యబెట్టారు. నైతికతలేని వ్యక్తి కాంగ్రెస్ పార్టీ ఎంపీలను ఎమ్మెల్యేలను విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. దేశంలోని అసమర్థ ఎంపీలలో బండి సంజయ్ అగ్రస్థానంలో నిలబడి రికార్డు సృష్టించబోతున్నాడని ఎద్దేవా చేశారు. నాడు కెసిఆర్ తెలంగాణను అప్పులపాలు చేస్తే నేడు రాష్ట్రంపై నరేంద్ర మోడీ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు రావాల్సిన నిధులను ఇవ్వకుండా ఏ ముఖం పెట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజెపి ఓట్లు అడుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేసి దేశంలో లక్షలాది మంది ఉద్యోగాలను తొలగించి నేడు పట్టభద్రులను ఓట్లు అడగడం బిజెపి పార్టీకి తగదన్నారు కేవలం ముస్లిం మైనారిటీల మీద ఏదో ఒకటి మాట్లాడి శాంతి సామరస్యాలతో ఉన్నటువంటి తెలంగాణలో మత వైశాల్యాలను రగిలించి ప్రజల మధ్య చిచ్చు పెట్టి తన రాజకీయ పబ్బం గడుపుకోవాలని బండి సంజయ్ నిత్యం వార్తల్లో ఉండేందుకు అనవసరమైన వ్యాఖ్యలకు తెర లేపుతున్నాడని ఆరోపించారు. ముస్లిం మైనారిటీల మీద విమర్శలు మాని మెజార్టీగా నిన్ను గెలిపించిన సమాజానికి నువ్వు ఏ విధమైనటువంటి న్యాయం చేశావు చెప్పాలని డిమాండ్ చేశారు. నాడు నీ పార్లమెంటరీ ఆఫీసులో దొంగ దీక్ష చేసి ప్రజలకు ఎటువంటి ఆటంకం లేకపోయినా దీక్ష మొదలుపెట్టిన 8 గంటలకే ఆకాశం వుడి పడ్డట్లు గ్యాస్ కట్టర్లతో హంగామా చేయించుకున్న అంశం పరిశీలిస్తే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ కు నీకున్న మ్యాచ్ ఫిక్సింగ్ బయటపడింది అన్నారు సర్వే సంస్థలు స్పష్టంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మొదటి ప్రాధాన్యతగా ఓటు వేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలవబోతున్నాడని చెబుతున్నాయని ఈ అంశాన్ని పసిగట్టిన బండి సంజయ్ తన తొండి ప్రయత్నాలతో కాంగ్రెస్ పార్టీపై ముస్లిం మైనార్టీలపై అనవసరమైన విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాడని విమర్శించారు రాబోయే 20 సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉండి పరిపాలిస్తుందన్నారు. ఈ సమావేశం లో తాజుద్దీన్, శ్రవణ్ నాయక్,కుర్ర పోచయ్య,జి డి రమేష్,దన్న సింగ్,అర్ష మల్లేశం, భూమా గౌడ్, గంట శ్రీనివాస్,దండి రవి,అస్తపురం రమేష్,నగేష్ ముదిరాజ్,మసుమ్ ఖాన్,మెరాజ్,సిరాజ్,ఖలీల్, బషీర్,రాజకుమార్,సుదర్శన్,ఊరడి లత, ముల్కల కవిత,అస్తపురం తిరుమల,షబానా మహమ్మద్,మంజుల తదితరులు పాల్గొన్నారు

# నాటు సారా అమ్ముతూ పట్టుబడిన వ్యక్తులను తాసిల్దార్ ముందు బైండోవర్..

**- నిషేధిత గుడుంబా తయారుచేసిన అమ్మిన కఠిన చర్యలు తప్పవు : ఎక్సైజ్ ఎస్సై సాయికుమార్..**

**ముత్తారం జనవరి,18 (ప్రజా జ్యోతి) :** మంగళవారం రోజు మండలంలో ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మంథని ఆధ్వర్యంలో నాటు సారాయి తయారీ అమ్మకం రవాణా మొదలగు వాటి పై సమాచారం మేరకు మండలంలోని లక్కరం, కాశిపెల్లి సర్వారం, పోతారం, పారుపల్లి ముత్తారం గ్రామాలలో అనుమానిత వ్యక్తుల ఇండ్ల వద్ద సోదాలు నిర్వహించరు. లక్కరం గ్రామంలో ఒక మహిళ వ్యక్తిని నాలుగు లీటర్ల నాటు సారాయి అమ్మకాలు జరుపుతుండగా పట్టుకుని కేసు నమోదు చేశారు. గతంలో తాడిచెర్ల ప్రాంతం నుండి ముత్తారం మండలంకు నాటు సారాయి రవాణా చేస్తూ పట్టుబడిన అజ్మీర మాలతి, అజ్మీర నాయుడు అను ఇద్దరు వ్యక్తులను ముత్తారం తహసిల్దార్ ఎదుట సంవత్సర కాలానికి ఒక లక్ష రూపాయల వ్యక్తిగత పూచికత్తుతో బైండ్ ఓవర్ చేసినట్లు ఎక్సైజ్ శాఖ ఎస్సై సాయికుమార్ తెలిపారు. మండల పరిధిలో ఎలాంటి వారైనా గుడుంబా తయారీ కానీ అమ్మకాలుగాని రవాణా కానీ చేసినట్లయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సిబ్బంది రాజ్ కుమార్, శ్రీనివాస్, శ్యామ్, రవి పాల్గొన్నారు.



# బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు కోసం ప్రచారం

**జమ్మికుంట, ఫిబ్రవరి18, ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి గెలుపు కోసం పట్టభద్రుల ఓటర్లను కలిసి వారి యొక్క విలువైన మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని జమ్మికుంట మాజీ జెడ్పిటిసి సభ్యులు డాక్టర్ శ్రీరామ్ శ్యామ్, బిజెపి జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు పట్టాభద్రులను కోరుతూ ప్రచారం చేశారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థి గెలిస్తేనే నిరుద్యోగుల హక్కుల కోసం శాసన మండలిలో ప్రశ్నించే గొంతుకై వారి సమస్యలపై ప్రభుత్వంపై నిలదీసే ఎమ్మెల్సీగా మారతాడని వాళ్ళు కోరారు. నిరుద్యోగుల పట్ల అవగాహన కలిగిన నాయకుడు కనుక గ్రాడ్యుయేట్స్ పక్షాన ఉంటూ నిరుద్యోగులకు బాసట గా నిలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాచపల్లి వెంకటేష్ ,లింగమూర్తి ,మల్లేష్, శ్రీనివాస్, సంపత్ పాల్గొన్నారు..



# గురుకుల ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థులకు తాగునీటి ఏర్పాట్లు చేయించాలి

**- గురుకులాల విద్యార్థుల హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు మొగురం రమేష్**



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 18, (ప్రజాజ్యోతి) :** ఫిబ్రవరి 23 న గురుకులాల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ ఉన్నందున పిల్లల కోసం వేసవి కాలం అయినందున పిల్లలకు తాగునీటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలనీ సెంటర్ పడ్డ పాఠశాలలకు జిల్లా కలెక్టర్ లు ఆదేశాలు ఇవ్వాలని తెలంగాణ గురుకులాల విద్యార్థి హక్కుల పోరాట కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగురం రమేష్ ఆయా జిల్లా కలెక్టర్లు ఆదేశాలు ఇవ్వాలని ఆయన కోరారు.

# మోడల్ స్కూల్లో మహిళా శిశు సంరక్షక శాఖావారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు..




**చిగురుమామిడి ఫిబ్రవరి 18(ప్రజా జ్యోతి) :** కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం ములకనూరు మోడల్ స్కూల్లో మహిళా శిశు సంరక్షక శాఖ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందులో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రతినిధులు కవిత,శైలజ మాట్లాడుతూ విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం ఏ విధంగా ఉంటుందో,విద్యార్థులు వారి బంగారు భవిష్యత్తును ఏ విధంగా కోల్పోతున్నారో వాస్తవిక సంఘటనల ఆధారంగా వివరించారు. మత్తు పదార్థాల బారిన పడకుండా బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ హర్జిత్ కౌర్, తెలుగు ఉపాధ్యాయ బృందం సరిత ఝాన్సీ పావని, రమ్య పాల్గొన్నారు.

# శ్రీ పంచముఖ హనుమాన్ ఆలయంలో ప్రత్యేక పూజలు



**జమ్మికుంట, ఫిబ్రవరి18, ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లోని శ్రీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం లో 14 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు.. ఆలయ అర్చకులు సముద్రాల ప్రసాదచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రోచ్చరణలతో విశేష అభిషేకాలు, హోమం, బలిహరణ, మహ పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు.. సాయంత్రం పల్లకి సేవ, సహస్రనాము అర్చన కార్యనా ఘనంగా నిర్వహంచారు. ఈ సందర్భంగా దిల అన్నప్రసాద వితరణ, స్వామివారి తీరి సాదాలు అందించారు.. దాతల సహాయంతో అన్నదాన కార్యక్రమంల చేపట్టారు... ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పోనగంటి సంపత్, వేముల మహేందర్,లక్ష్మణ్, సమ్మయ్య పాల్గొన్నారు..